# ముగిసిన ఈవీఎంల తనిఖీ

- చివరి రోజు మాక్ పోలింగ్
- గోడౌన్ లో ఈవీఎంలకు సీల్

**అక్షర దర్బార్, జనగామ:** జనగామ కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలోని గోడౌన్ లో ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య పరిశీలించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో 10 మంది ఇంజనీర్ల ఆధ్వర్యంలో సుమారు 150 మంది సిబ్బందితో చివరి రోజు ఎఫ్ఎల్ సీ ప్రక్రియ ముగిసిందన్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు, (1366) కంట్రోల్ యూనిట్లు,(1122) వివి ప్యాట్లు(1297) మొదటి దశ తనిఖీ పూర్తయిందని తెలిపారు. అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధులు మాక్ పోలింగులో పాల్గొన్నారు. ఈ పరిశీలనలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, రాజకీయ పార్టీల ప్రతినిధులు, బీఆర్ఎస్ రావెల రవి, నాయకులు విజయ్ భాస్కర్, సీహెచ్.శ్రీనివాస్ రెడ్డి, ఎం.శ్రీనివాస్, అజయ్, జె.ప్రకాశ్, జె.కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాక్ పోలింగ్ ను పరిశీలిస్తున్న కలెక్టర్ శివలింగయ్య



ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరిస్తున్న అరుందతి

## దుగ్గొండి ఎంపీడీవోగా అరుంధతి

**దుగ్గొండి అక్షర దర్బార్:** దుగ్గొండి మండల అభివృద్ధి అధికారిగా అరుంధతి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి తనవంతుగా పని చేస్తానని తెలిపారు. మం డల ప్రజలందరూ సహకరించాలని కోరారు. ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమ ని అందుకు అధికారులు ప్రజలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.

## సామాజిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించిన ఝాన్సీ రెడ్డి

**అక్షర దర్బార్, పాలకుర్తి :** పాలకుర్తి సామాజిక ఆరోగ్యకేంద్రాన్ని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జీ ఝాన్సీరెడ్డి బుధవారం సందర్శించారు. ఆస్పత్రిలో ప్రజల అవసరాల నిమిత్తం కావాల్సిన పనుల గురించి ఆరా తీసే సహకరించేలా కృషి చేస్తా అని హామీ ఇచ్చారు. వైద్యులు విధులకు సమయానికి హాజరు కావాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి వైద్యరంగానికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. ఆమెవెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్య నారాయణ, మండల అధ్యక్షుడు కుమారస్వామి, భార్గవ్ తదితరులు ఉన్నారు.



వైద్యులతో మాట్లాడుతున్న ఝాన్సీరెడ్డి

## కలెక్టర్ ను కలిసిన అధికారులు

**అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు బదిలీపై వచ్చిన వివిధ శాఖల అధికారులు బుధవారం కలెక్టరేట్ భవేష్ మిశ్రాను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో జిల్లా పంచాయతీ అధికారి నారాయణరావు, జెడ్పీ డిప్యూటీ సీఈవో సాహితీ మిత్ర, డీఎల్పీవో వీరభద్రయ్య, పలువు రు ఎంపీడీవోలు ఉన్నారు.

## బీజేఎల్పీ నేతగా మహేశ్వర్ రెడ్డి

**అక్షర దర్బార్, హనుమకొండ:** బీజేపీలో కొద్ది రోజుల నుంచి కొనసాగుతున్న సస్పెన్స్‌కు బీజేపీ రాష్ట్ర హై కమాండ్ తెరదించింది. బీజేఎల్పీ నేతగా నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డిని నియమించింది. డిప్యూటీ 1గా ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, డిప్యూటీ 2గా కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డిని నియమించింది. అయితే అసెంబ్లీలో కొత్త ప్రభుత్వం కొలువుదీరిన రెండు నెలలకు బీజేపీ రాష్ట్ర నాయకత్వం బీజేఎల్పీ నేతను నియమించడం గమనార్హం..

## ఆ ఇద్దరు రాజ్యసభకు..

### కాంగ్రెస్ అభ్యర్థుల ఖరారు

**అక్షర దర్బార్, హనుమకొండ:** తెలంగాణ నుంచి కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థులు ఎవరరనే ఉత్కంఠకు తెరపడింది. ఎట్టకేలకు ఇవాళ ఇద్దరు అభ్యర్థుల పేర్లను ఏఐసీసీ ఖరారు చేసింది. మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరి, సికింద్రాబాద్ డీసీసీ ప్రెసిడెంట్ అనిల్ కుమార్ యాదవ్ పేర్లను ఏఐసీసీ ఖరారు చేసింది. ఈ మేరకు పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ నేడు ఉత్తర్వులు జారీ చేశారు. ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఆమోదం తెలపడంతో వీరు కాంగ్రెస్ తరుపున రాజ్య సభ ఎన్నికల్లో పోటీ చేస్తారని పేర్కొన్నారు. మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరికి రాజ్య సభ సీటు దక్కుతుందని మొదటి నుంచి ప్రచారం జరిగినప్పటికీ.. అనుహ్యంగా మాజీ ఎంపీ అంజన్ యాదవ్ తనయుడు అనిల్ యాదవ్కు బెర్తు ఖరారు కావడం హాట్ టాపిక్ గా మారింది.

## ప్రమాణ స్వీకారాన్ని అడ్డుకుంటాం..

### ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుమన్

**అక్షర దర్బార్, ఏటూరునాగారం :** మేడారం ట్రస్టు బోర్డు ప్రమాణ స్వీకారాన్ని అడ్డుకుంటామని ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దబ్బకట్ల సుమన్ హెచ్చరించారు. ఈ మేరకు ఆయన బుధవారం మాట్లాడుతూ.. ఆసియాలోనే అతిపెద్ద ఆదివాసీ జాతర మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర అని, అలాంటి జాతర ట్రస్టు బోర్డు కమిటీని పూర్తిగా ఆదివాసీలతోనే నియమించాలని డిమాండ్ చేశారు. ఎన్నోఏళ్లుగా ఆదివాసీ ప్రజలు, సంఘాలు విన్నవించినా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని, మంత్రి సీతక్క ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## క్రీడలతో శారీరక దృఢత్వం..

### జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి రఘు

**అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** క్రీడలతో శారీరక దృఢత్వం తోపాటు మానసిక ప్రశాంతత ఉంటుందని జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి రఘు తెలిపారు. బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో కబడ్డీ ఖేలో ఇండియా కేంద్రాన్ని ఆయన ప్రారంభించి, మాట్లాడారు. విద్యార్థులు, క్రీడాకారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని కబడ్డీ క్రీడలో రాణించాలని అన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబర్చిన వారు చదువులో కూడా ముందుంటారని అన్నారు. కార్యక్రమంలో సింగరేణి స్పోర్ట్స్ సూపర్ వైజర్ పర్స శ్రీనివాస్, ఖేలో ఇండియా సెంటర్ కోచ్ చల్లా శ్రీనివాస్, పీఈటీలు రాజు, ఐశ్వర్య, క్రిష్ణ, క్రీడాకారులు పాల్గొన్నారు

## బాధ్యతలు స్వీకరించిన సీఈవో

**అక్షర దర్బార్, హనుమకొండ :** హనుమకొండ జిల్లా పరిషత్ సీఈవోగా ఎం. విద్యాలత, డీఆర్డీవోగా నాగ పద్మజ, డీపీవోగా లక్ష్మీ రమాకాంత్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వీరు వేర్వేరుగా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలను అందజేశారు.



కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న జెడ్పీ సీఈవో విద్యాలత

## వధూవరులకు ఎమ్మెల్యే ఆశీర్వాదం

**అక్షర దర్బార్, దుగ్గొండి :** ముద్దనూరు గ్రామానికి చెందిన మాజీ వార్డు మెంబర్ పాండవుల కవిత-రమేష్ దంపతుల కూతురు జ్యోతిక-నాగరాజు వివాహం బుధవారం జరిగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు



నూతన వధూవరులను ఆశీర్వస్తున్న ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి

## కానిస్టేబుల్ అభ్యర్థులకు నియామక పత్రాల అందజేత

**అక్షర దర్బార్, వరంగల్ :** పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు బుధవారం సీఎం రేవంత్ రెడ్డి ఉద్యోగ నియామక పత్రాలను అందజేయనున్న నేపథ్యంలో ఉమ్మడి జిల్లా నుంచి ఎంపికైన 982 మంది కానిస్టేబుల్ అభ్యర్థులను ప్రత్యేక బస్సుల్లో హైదరాబా దుకు తరలించారు. ఈ సందర్భంగా ఎస్పీ అంబర్ కిషోర్ ఝా, కలెక్టర్ ప్రావీణ్య బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్, అడిషనల్ కలెక్టర్లు అశ్వినీ తానాజీ వాకిడి, రాధికాగుప్తా, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, అదనపు డీసీపీ సంజీవ్, ఏసీపీలు సురేంద్ర, అనంతయ్య, ఆర్ఐలు స్పర్జన్, శ్రీధర్ప డీపీవో రంగాచారి, డీఈవో రాము, డీఏవో వినోద్ కుమార్, డీసీఎస్వో రోజా రాణి, బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్, డీఎంవో నరేందర్ రెడ్డి, జనగామ ఎస్సై శ్వేత తదితరులు పాల్గొన్నారు.





ప్రత్యేక బస్సులను జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎస్పీ, కలెక్టర్